సాక్షి హైదరాబాద్

ఆదివారం : 28 : మే : 2023

మొదటి వారంలో వార్డు కార్యాలయాలు

సాక్షి, సిటీబ్యూరో: ప్రజల సమస్యలను స్థానికంగానే పరిష్కరించే వార్డు కార్యాలయాలు జూన్ మొదటి వారంలో ప్రారంభం కానున్నట్లు మునిసిపల్ పరిపాలనశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అర్వింద్‌కుమార్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. మంత్రి కేటీఆర్ ఆదేశాల కనుగుణంగా జీహెచ్ఎంసీలోని 150 వార్డుల్లోనూ వార్డు కార్యాలయాలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

పాలిటెక్నిక్ కళాశాలకు ఎన్‌బీఏ గుర్తింపు

రామంతాపూర్: నగరంలోని రామంతాపూర్ ప్రభుత్వ జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించే ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్ మూడేళ్ల ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులకు ప్రతిష్ఠాత్మకమైన నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడేషన్ గుర్తింపు లభించిందని ప్రిన్సిపాల్ వినయ్ కుమార్ తెలిపారు.

ఉష్ణోగ్రత

గరిష్టం	కనిష్టం
39.1°	28.4°

న్యూస్‌రీల్

'డ్రగ్స్'పై అవగాహనకు రాష్ట్ర స్థాయి పోటీలు

ఎంట్రీలకు గడువు జూన్ 15

సాక్షి, సిటీబ్యూరో: హైదరాబాద్ నార్కోటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ (హెచ్-న్యూ) అధికారులు యువతలో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన కల్పించడానికి ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వీటిలో యువతను భాగస్వాములను చేయాలని నిర్ణయించారు. వచ్చే నెల 26న అంతర్జాతీయ మాదకద్రవ్య వ్యతిరేక దినం నేపథ్యంలోనే రాష్ట్ర స్థాయిలో వీటిని నిర్వహిస్తున్నట్లు అధికారులు శనివారం ప్రకటించారు. ఈ పోటీల్లో పాల్గొనడానికి 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్న వాళ్లు అర్హులు. 'మాదకద్రవ్యాలు సమాజంపై వాటి దుష్ప్రభావం' అనే అంశంలో పోస్టర్, షార్ట్ వీడియో తయారీ, పాట, కవిత రాయాలని పేర్కొన్నారు. వీడియో నిడివి మూడు నిమిషాలు మించ రాదని స్పష్టం చేశారు. ఇతర వివరాల కోసం 9652394751. ఎంట్రీలను వచ్చే నెల 15లోపు పంపాలని అధికారులు స్పష్టం చేశారు.

ఎయిర్‌పోర్టులో విదేశీ కరెన్సీ పట్టివేత



శంషాబాద్: అక్రమంగా తీసుకెళుతున్న విదేశీ కరెన్సీ శంషాబాద్ ఎయిర్‌పోర్టులో అధికారులు పట్టుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి.. శనివారం ఉదయం శంషాబాద్ విమానాశ్రయం నుంచి జీన్ అల్‌నేసా ఖమర్ ఐడీన్ (62) ప్రయాణికురాలి షార్జాకు వెళ్లేందుకు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంది. సీఐఎస్‌ఎఫ్ అధికారులు చేపట్టిన తనిఖీల్లో ఆమె చేతి సంచిలో రూ.44,480 విలువ కలిగిన యూఏఈ దిరామ్‌లు బయటపడ్డాయి. భారత కరెన్సీలో వీటి విలువ రూ.9.67 లక్షలు ఉంటుందని అధికారులు తెలిపారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఎస్‌సీఎస్‌సీ సెక్రటరీ జనరల్‌గా రమేష్



రమేష్ కాజాకు పుష్పగుచ్ఛం అందిస్తున్న కృష్ణ యెదుల

రాయదుర్గం: సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) కొత్త సెక్రటరీ జనరల్‌గా రమేష్ కాజా నియమితులయ్యారు. ఇప్పటి వరకు సెక్రటరీ జనరల్‌గా ఉన్న కృష్ణ యెదుల స్థానంలో రమేష్ కాజా నియామకానికి ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం ఆమోద ముద్ర వేసింది. కొత్త సెక్రటరీ జనరల్‌ను గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో శనివారం ఎస్‌సీఎస్‌సీ చైర్మన్, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, మాజీ సెక్రటరీ జనరల్ కృష్ణ యెదుల, పోలీసు బృందం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ అవినాష్ మహంతి, ట్రాఫిక్ జాయింట్ సీపీ నారాయణ నాయక్ పాల్గొన్నారు.

అత్యవసర వైద్యంపై అవగాహన పెరగాలి: మంత్రి తలసాని

సాక్షి, సిటీబ్యూరో: ఆపద సమయాల్లో ఆదుకునేందుకు అత్యవసర వైద్య సహాయంపై అందరిలోనూ అవగాహన పెరగాల్సి ఉందని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. సొసైటీ ఫర్ ఎమర్జెన్సీ మెడిసిన్ ఇండియా (సెమీ), ఆధ్వర్యంలో వరల్డ్ ఎమర్జెన్సీ మెడిసిన్ డేని పురస్కరించుకుని శనివారం నెక్లెస్ రోడ్‌లో సైక్లథాన్, మారథాన్ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. క్లిష్టమైన సమయాల్లో అత్యంత నైపుణ్యం, అంకితభావం కలిగిన అత్యవసర వైద్యసేవల అవసరం పెరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో సెమీ అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ రెడ్డి, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ శరవణ కుమార్, హైదరాబాద్ సైక్లింగ్ క్లబ్, హైదరాబాద్ రన్నర్స్ క్లబ్ సభ్యులతో పాటుగా పలు ఆసుపత్రులకు చెందిన వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



యోగానందం!

యోగా మహోత్సవంలో తమిళిసై, కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, ఈటల రాజేందర్ తదితరులు







యోగా మహోత్సవానికి హాజరైన జనం



పేరిణీ నృత్య ప్రదర్శన



యోగా చేస్తున్న శ్రీలీల, విశ్వక్‌సేన్ పుల్లెల గోపీచంద్



యోగా సాధనలో చిన్నారులు



జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 25 రోజుల కౌంట్ డౌన్ సందర్భంగా శనివారం సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో యోగా మహోత్సవ్ నిర్వహించారు. గవర్నర్ తమిళిసై సౌందర రాజన్, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, సర్బానంద సోనోవాల్, భూపేందర్ యాదవ్, మహేంద్ర భాయ్ కాళుభాయ్, బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, సినీ తారలు విశ్వక్‌సేన్, శ్రీలీల తదితరులు పాల్గొన్నారు.

– ఫొటోలు: సాక్షి ఫొటోగ్రాఫర్లు

ఎస్సార్‌డీపీ దారిలో

- నగరంలో ప్రయాణ వేగం పెరిగింది
- ప్రజలకు వ్యయం తగ్గింది
- వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం పనులు భేష్

దశాబ్ది ఉత్సవాల వేళ బల్దియా సరికొత్త ప్రచారం

సాక్షి, సిటీబ్యూరో: తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆయా ప్రభుత్వ విభాగాలు సాధించిన ప్రగతి, చేపట్టిన పనుల గురించి విస్తృతంగా ప్రచారం చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించిన నేపథ్యంలో జీహెచ్ఎంసీలోని వివిధ విభాగాలు తాము సాధించిన ఘనత గురించి ప్రచారానికి సిద్ధమవుతున్నాయి. అందులో భాగంగా ప్రాజెక్ట్స్ విభాగం వ్యూహాత్మక రహదారుల అభివృద్ధి పథకం (ఎస్సార్‌డీపీ) కింద చేపట్టిన పనులు, వాటివల్ల ప్రజలకు కలిగిన ప్రయోజనాల గురించి బ్రోచర్‌ను రూపొందించింది. అందులోని వివరాల మేరకు..

రవాణాసదుపాయం అంటే కేవలం ప్రయాణమే కాదు.. అది ప్రజల భద్రత, ఆరోగ్యం, జీవన నాణ్యతపై కూడా ప్రభావం చూపిస్తుందనే విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఎస్సార్‌డీపీ ద్వారా పలు ఫ్లైఓవర్లు, ఇతరత్రా మార్గాలు నిర్మించింది. రోజురోజుకూ పెరుగుతున్న నగరజనాభాను, వాహనాలను పరిగణనలోకి తీసుకొని రోడ్లు గ్రిడ్‌లాక్ అయ్యే పరిస్థితిని నివారించేందుకు 2041 నాటికి నగర జనాభాను అంచనా వేసి ఈ పథకాన్ని చేపట్టింది.



5 కారిడార్ల ద్వారా 15 లక్షల వాహనాలు..

పూర్తయిన పనుల్లో 5 ప్రధాన కారిడార్ల ద్వారానే నిత్యం 15 లక్షల వాహనాలు (పీసీయూ) ప్రయాణిస్తున్నాయి. ఆ కారిడార్లు.. వాటి దూరం.. ప్రయాణిస్తున్న వాహనాలు(పీసీయూ) ఇలా ఉన్నాయి.

- జేఎన్‌టీయూ– గచ్చిబౌలి కారిడార్: రాజీవ్‌గాంధీ చౌక్, అయ్యప్పసొసైటీ, మైండ్‌స్పేస్, బయోడైవర్సిటీ జంక్షన్లు. దూరం 12.10 కి.మీ.లు. పీసీయూ 2.50 లక్షలు.
- పంజగుట్ట– కేబీఆర్ పార్క్– మాదాపూర్ కారిడార్: రోడ్‌నెంబర్ 45 ఫ్లైఓవర్, దుర్గంచెరువు కేబుల్ బ్రిడ్జి, పంజగుట్ట స్టీల్‌బ్రిడ్జి. 14.10 కి.మీ.లు. పీసీయూ 5 లక్షలు.
- ఉప్పల్– ఎయిర్‌పోర్టు కారిడార్: నాగోల్ ఫ్లైఓవర్, కామినేని ఫ్లై ఓవర్, ఎల్‌బీనగర్ జంక్షన్, బైరామల్‌గూడ ఫ్లై ఓవర్, ఒవైసీ హాస్పిటల్ జంక్షన్, చాంద్రాయణగుట్ట ఫ్లై ఓవర్. 31 కి.మీ. పీసీయూ 2 లక్షలు.
- లక్డీకాపూల్–గచ్చిబౌలి (ఓఆర్ఆర్ కారిడార్: ఓయూకాలనీ ఫ్లై ఓవర్, బయో డైవర్సిటీ జంక్షన్, శిల్పా లేఔట్ ఫ్లైఓవర్. 31 కి.మీ.లు. పీసీయూ 3.50 లక్షలు.
- గచ్చిబౌలి (ఓఆర్ఆర్–మియాపూర్ కారిడార్: 13.30 కి.మీ.లు. పీసీయూ 2 లక్షలు.

నగర రవాణా చిత్రం..

- నగరంలోని వివిధ ప్రాంతాలను కలుపుతూ 4500 కి.మీ.ల రోడ్లున్నాయి. ఇందులో 1500 కి.మీ.ల పరిధిలోనే 75 శాతం వాహనాలు ప్రయాణిస్తున్నాయి.

దాదాపు రూ. 26వేల కోట్ల అంచనా వ్యయంతో దిగువ పనుల్ని ప్రతిపాదించింది.

పనులు	దూరం
స్కైవేలు (7)	195 కి.మీ.
మేజర్ కారిడార్లు (11)	166కి.మీ.
మేజర్ రోడ్లు (68)	348 కి.మీ.
ఇతరత్రా రోడ్లు	1400 కి.మీ.
గ్రేడ్ సెపరేటర్లు (54)	--

వీటిలో ఇప్పటి వరకు రూ. 3248.53 కోట్లతో 35 ఫ్లైఓవర్లు, ఆర్‌ఓబీలు, ఆర్‌యూబీలు పూర్తయ్యాయి. నిర్మాణంలో అధునాతన సాంకేతికతను వాడారు.

జీహెచ్ఎంసీతోపాటు ఇతర ప్రభుత్వ విభాగాలు మరో 13 పనులు చేస్తున్నాయి.వాటి అంచనా వ్యయం రూ.3515. 33 కోట్లు.

- నగర జనాభా 1.15 కోట్లు కాగా 42 శాతం మంది ప్రజారవాణా వినియోగించుకుంటుండగా, 48.3 శాతం ప్రైవేటు వాహనాల ద్వారా, మిగతా జనం రైళ్లు, ఆటోల వంటివాటిద్వారా ప్రయాణంసాగిస్తున్నారు. నగరంలో టూ వీలర్లు తగ్గుతూ కార్లు పెరుగుతుండటంతో రోడ్లు సరిపోవడం లేదు.
- హెచ్ఎండీఏ పరిధిలో సగటు ట్రిప్ దూరం 13.25 కి.మీ.ల కంటే ఎక్కువగా ఉంది.
- ఎస్సార్‌డీపీ పనులు చేపట్టక ముందు గంటకు సగటున 14.16 కి.మీ.ల ప్రయాణం సాగగా, ఇప్పటి వరకు జరిగిన పనులతో 16.34 కి.మీ.కు పెరిగింది.
- 2014లో 44.71 లక్షల వాహనాలుండగా, ప్రస్తుతం 77.65 లక్షలకు పెరిగాయి.
- ఎస్సార్‌డీపీ వల్ల ఎన్నో ప్రయోజనాలు కలిగాయి. అన్ని వాహనాల అన్ని ట్రిప్పులను పరిగణనలోకి తీసుకుంటే రోజుకు 1.76 కోట్ల గంటల సమయం ఆదా అవుతుంది. ప్రజలకు ఏటా రూ.(313 రోజులకు) రూ.29,056 కోట్లు ఆదా అవుతుందని తలసరి ఆదాయం తదితర లెక్కలతో పోల్చి చూపారు.
- వివిధ మార్గాల్లో ఫ్లై ఓవర్లతో నగర రూపురేఖలే మారిపోగా, కేబుల్ బ్రిడ్జితో దుర్గంచెరువు పర్యాటక ప్రాంతంగా మారింది.

ట్రూప్ బజార్‌లో అగ్ని ప్రమాదం

- ఎల్‌ఈడీ లైట్‌హౌజ్ గోదాంలో మంటలు
- రూ.50 లక్షలకు పైగా ఆస్తి నష్టం

సుల్తాన్‌బజార్: ఎల్‌ఈడీ లైట్ హౌజ్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. దాదాపు రూ.50 లక్షలకు పైగా ఆస్తినష్టం వాటిల్లింది. శనివారం సుల్తాన్‌బజార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ట్రూప్‌బజార్ ఎలక్ట్రికల్ మార్కెట్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. స్థానికులు చెప్పిన వివరాల ప్రకారం.. నగరానికి చెందిన సునీల్ అనే వ్యక్తికి కోఠి ట్రూప్ బజార్‌లోని ఫిర్దాస్ మాల్‌లో ఎల్‌ఈడీ లైట్‌హౌజ్ షోరూం ఉంది. ఫిర్దాస్ మాల్‌లోని 2వ అంతస్తులో ఎల్‌ఈడీ లైట్లతో పాటు జూమర్స్‌ను నిల్వ ఉంచాడు. శనివారం మధ్యాహ్నం షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి దట్టమైన పొగలు వ్యాపించడంతో స్థానిక వ్యాపారులు పోలీసులకు సమాచారం అందించారు. గౌలిగూడ ఫైర్‌స్టేషన్ సిబ్బంది వచ్చి దాదాపు 5 గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు.



మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

భయభ్రాంతులకు గురైన వ్యాపారులు..

కోఠి ట్రూప్‌బజార్ ఎలక్ట్రానిక్ మార్కెట్‌లో దట్టమైన పొగలతో అగ్నిప్రమాదం సంభవించడంతో చుట్టుపక్కల ఉన్న వ్యాపారులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. దుకాణాలు మూసివేసి వెళ్లిపోయారు. 3వ అంతస్తులో పనివాళ్లు మంటల్లో చిక్కుకున్నారని వదంతులు రావడంతో అగ్నిమాపక సిబ్బంది ఓ మహిళను రిస్క్‌చేసి కిందకు దింపారు. దాదాపు 5 గంటల పాటు ట్రూప్‌బజార్ మార్కెట్‌లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ఎట్టకేలకు 3 ఫైర్ ఇంజిన్లతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తీసుకురావడంతో వ్యాపారులు, పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు.

ల్యాప్‌టాప్ ప్యాకింగ్ సంస్థలో..

మణికొండ: గండిపేటలోని ఓ ల్యాప్ ట్యాప్ ప్యాకింగ్ సంస్థలో శనివారం మధ్యాహ్నం మంటలు చెలరేగాయి. అందులో పని చేస్తున్న 50 మంది ఉద్యోగులు పరుగులు తీసి ప్రాణాలను దక్కించుకున్నారు. మూడో అంతస్తు యూజ్‌డ్ యెట్ న్యూ డాట్ కామ్ సంస్థలో మంటలు చెలరేగాయి. పాత ల్యాప్‌టాప్‌లను సర్వీసింగ్ చేసి తిరిగి పనిచేసేలా ఇందులో తీర్చిదిద్దుతారని స్థానికులు తెలిపారు. అదే భవనం మొదటి అంతస్తులో ఉన్న కోకాపేట యూనియన్ బ్యాంక్‌కు మంటలు పాకకుండా అగ్నిమాపక సిబ్బంది శ్రమించి చర్యలు తీసుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు అగ్నిమాపక సిబ్బంది, అధికారులు సాయంత్రం వరకు శ్రమించారు. భవనం నాలుగో అంతస్తులో ల్యాప్‌టాప్‌ల ప్యాకింగ్ పరిశ్రమ ఉండటంతో చెలరేగిన మంటలను అదుపు చేయటం కష్టతరంగా మారింది. భవనానికి ఎలాంటి అగ్నిమాపక అనుమతులు లేవని, ఇలాంటి భవనాల్లో అలాంటి సంస్థలను నిర్వహించటం చట్ట వ్యతిరేకమని, ఆవిషయంలో చర్యలు తీసుకుంటామని అగ్నిమాపంక అధికారులు వివరించారు. ప్రమాదంలో వేల సంఖ్యలో ల్యాప్‌టాప్‌లు అగ్నికి ఆహుతై ఉంటాయని సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

ఫేక్ ఐటీ గ్యాంగ్

సినీ ఫక్కీలో చోరీ

ఐటీ అధికారుల పేరుతో హల్‌చల్

- కిలో 700 గ్రాముల బంగారం తస్కరణ
- సికింద్రాబాద్ పాట్ మార్కెట్‌లో ఘటన
- పరిచయస్తుల పనేనని పోలీసుల అనుమానం
- 5 ప్రత్యేక బృందాలతో నిందితుల కోసం గాలింపు



ఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న డీసీపీ చందనా దీప్తి

రాంగోపాల్‌పేట: హీరో సూర్య నటించిన 'గ్యాంగ్' సినిమా తరహాలో కొందరు దుండగులు ఐటీ అధికారులమంటూ కిలో 700 గ్రాముల బంగారాన్ని తస్కరించిన ఘటన శనివారం మార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దిల్‌సుఖ్‌నగర్‌కు చెందిన రేవస్ మధుకర్ స్థానికంగా సిద్ధివినాయక జ్యువెలర్స్ పేరుతో దుకాణంతో పాటు పాట్ మార్కెట్‌లోని నవ్‌కార్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తులో బంగారు నగలు మెల్టింగ్ కార్ఖానా నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం 11.30 గంటల సమయంలో అయిదుగురు గుర్తు తెలియని వ్యక్తులు పాట్ మార్కెట్‌లోని కార్ఖానాకు తాము ఐటీ అధికారులమంటూ వచ్చి గుర్తింపు కార్డులు చూపించారు. కార్ఖానాలో ఉన్న బంగారం వివరాలు కావాలని కోరారు. దీంతో వర్కర్లు అక్కడే ఉన్న కిలో 700 గ్రాముల బంగారం బిస్కెట్లను చూపించారు. దీంతో వారు ఆ బంగారాన్ని తీసుకున్నారు. తమ యజమానితో ఫోన్‌లో మాట్లాడాలని పని చేసే వాళ్లు చెప్పినా వినకుండా వారి ఫోన్లను లాక్కున్నారు. బంగారం బిస్కెట్లు తీసుకున్న నిందితులు గది బయటకు వచ్చి గడియపెట్టి ఉడాయించారు. అనుమానం వచ్చిన వర్కర్లు గదిలోంచి కేకలు వేయడంతో పక్కన ఉన్న వాళ్లు వచ్చి గడియ తీశారు. అనంతరం విషయం యజమానికి తెలియజేయడంతో ఆయన బావమరిది వికాస్ కేదేకర్ మార్కెట్ పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు, ఏసీపీ రమేష్, డీసీపీ చందనా దీప్తి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. వికాస్ కేదేకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.



దొంగతనం జరిగిన భవనం

అంతా 5 నిమిషాల్లోనే..

ఘటనా స్థలంలోని సీసీ పుటేజీలను పరిశీలిస్తున్నామని, నిందితుల కోసం 5 ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టామని డీసీపీ చందన దీప్తి చెప్పారు. నిందితులు అయిదుగురు నడుచుకుంటూ వచ్చి చోరీ చేశారని, షాపులో పనిచేసే వ్యక్తులు పెద్దగా చదువుకోకపోవడంతో గుర్తింపు కార్డులు పరిశీలించలేదని ఆమె చెప్పారు. ఒక్కో బిస్కెట్ 100 గ్రాములు ఉంటుందని మొత్తం 17 బంగారు బిస్కెట్లు తీసుకుని వెళ్లారని, నిందితులను త్వరలోనే పట్టుకుంటామని ఆమె చెప్పారు. నిందితులు ఉదయం 11.30 గంటలకు పాట్ మార్కెట్ నవ్‌కార్ కాంప్లెక్స్‌లోని 4వ అంతస్తుకు వచ్చారు. బయట నుంచి నడుచుకుంటూ పైకి వెళ్లిన నిందితులు కార్ఖానాలో పని చేసే నిందితులను బెదిరించి బంగారు బిస్కెట్లను తీసుకుని 5 నిమిషాల్లో బయటకు వచ్చారని ఆమె చెప్పారు.

తెలిసినవారి పనేనా?

పాట్ మార్కెట్‌లో వందల సంఖ్యలో బంగారు దుకాణాలు, నగలు తయారు చేసే కార్ఖానాలు, హోల్‌సేల్ వ్యాపారులు ఉంటారు. చిన్నచిన్న మడిగెల్లో కోట్ల రూపాయల వ్యాపారాలు నడుస్తుంటాయి. గత కొద్ది నెలల క్రితమే మహారాష్ట్రకు చెందిన రేవస్ మధుకర్ అనే వ్యక్తి ఇక్కడ బంగారు నగలు కరిగించే కార్ఖానా ఏర్పాటు చేశారు. ఇందులో నలుగురు వ్యక్తులు పనిచేస్తుండగా ఒకరు కర్ణాటక, మిగతా వాళ్లు మహారాష్ట్రకు చెందిన వ్యక్తులు ఉన్నారు. గజిబిజిగా ఉండే ఈ ప్రాంతంలో ఇదే కార్ఖానాను ఎన్నుకుని దొంగతనానికి పాల్పడటం.. తెలిసిన వారి పనే అయి ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. షాపు యజమాని కూడా మూడు రోజుల నుంచి మహారాష్ట్రలో బంధువుల వివాహానికి వెళుతూ ఆయన బావమరిది వికాస్‌కు షాపును అప్పగించాడు. దుండగులు హిందీ భాష మాట్లాడుతుండటంతో ఇది తెలిసిన వారే స్కెచ్ వేసి ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు.



సీసీ కెమెరాలో నిందితులు

అదుపులో పనివాళ్లు

దుకాణంలో పని చేసే నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేపట్టారు. వీరి ఫోన్ల సంభాషణలపై ఆరా తీస్తున్నారు. నిందితులు ఎలా వచ్చారు? ఎక్కడి నుంచి వచ్చారు? ఎలా వెళ్లారు? తెలుసుకునేందుకు సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నట్లు మహంకాళి ఏసీపీ రమేష్, ఇన్‌స్పెక్టర్ నాగేశ్వరరావు తెలిపారు.

భారత్‌గౌరవ్ ఐదవ రైలు షురూ

సాక్షి, సిటీబ్యూరో: సికింద్రాబాద్ నుంచి భారత్ గౌరవ్ ఐదవ రైలు శనివారం ప్రారంభమైంది. దక్షిణమధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ కమర్షియల్ మేనేజర్ కెఆర్‌కె రెడ్డి ఈ రైలును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యాత్రికుల ప్రయాణికులకు ఆన్‌బోర్డ్ క్యాటరింగ్ సౌకర్యాలను పరిశీలించారు. టూర్ ప్యాకేజీ వివరాలను, ప్రయాణికుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఐఆర్‌సీటీసీ జనరల్ మేనేజర్ పి.రాజ్‌కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి దేశంలోని తూర్పు - ఉత్తర భాగంలో ఉన్న పురాతన, చారిత్రాత్మక ప్రదేశాలను సందర్శించేందుకు ఈ రైలు అవకాశాన్ని కల్పించనుంది. సికింద్రాబాద్‌తో పాటు కాజీపేట, ఖమ్మం, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట తదితర స్టేషన్లలో హాల్టింగ్ ఉంది. 8 రాత్రులు/9 పగళ్ల వ్యవధిలో పూరీ, కోణార్క్, గయ, వారణాసి, అయోధ్య, ప్రయాగ్‌రాజ్ వంటి ముఖ్యమైన ఆధ్యాత్మిక ప్రదేశాలను సందర్శించవచ్చు.

'ఎన్టీఆర్' పుస్తకావిష్కరణ

బంజారాహిల్స్: సీనియర్ పాత్రికేయులు కె.రామచంద్రమూర్తి రచించిన 'ఎన్టీఆర్' రాజకీయ జీవిత చిత్రం-అసలు కథ ఇంగ్లీష్-తెలుగు పుస్తకాలను విశ్రాంత న్యాయమూర్తులు జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డిలు ఆవిష్కరించారు. జూబ్లీహిల్స్‌లోని దస్పల్లా హోటల్లో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో మొదట ఆంగ్ల పుస్తకాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డి ఆవిష్కరించగా తెలుగులో రాసిన పుస్తకాన్ని జస్టిస్ చలమేశ్వర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమెస్కో పబ్లిషర్స్ నిర్వాహకులు విజయ్ కుమార్, ఎమెస్కో పబ్లిషర్స్ ఎడిటర్ చంద్రశేఖర్ రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్, కాంగ్రెస్ సీనియర్ నేత కేవీపీ రామచంద్రరావు, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం తదితరులు పాల్గొన్నారు.



'ఎన్టీఆర్' పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న జస్టిస్ చలమేశ్వర్, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితరులు

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Automobiles

VEHICLE FOR SALE

- RTC 3 Hire Buses Eicher (Express) 51 Seater, Model 2019. For Sale. Call me Interested Persons only. Contact: 9700444477 [H-780065]

Education

EDUCATION

- ITI Admissions are open in Jaferia Technical Institute-Darul shifa, Hyd in the following trades: Draughtsman Civil, Fitter, Electrician, Refrigeration & Air-conditioning. Ph: 7901028502, 7675861472. [HA-10798]

SPOKEN ENGLISH

Is English Troubling You? Join us & Speak English Confidently English Fluency Training SUNDAY BATCH - FREE DEMO for (8th, 9th & 10th Students) VEGA'S The Centre for English Language Ph 8008216866

Real Estate

- పట్టి నాగులపల్లి "శంకర్ హిల్స్" ప్లాట్లు ఈదుల నాగులపల్లి "గౌతమి నగర్" ప్లాట్లు ఏలావురం గ్రామంలో "రాజగోపాల్ నగర్" ప్లాట్లు కావలెను. అమ్మదలచిన వారు సంప్ర: 9888828587 [H-781903]
- గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, JKC రోడ్, భవాని & శక్తినగర్, మధురానగర్, అంజలి, కల్పత రువు, సొసైటీ, భాష్యం, జనచైతన్య & అన్ని వెంచర్లలో ప్లాట్లు అమ్మదలచిన వారు 9948779855 [G-6949]

BUILDING & CONSTRUCTION

- ఇల్లు కట్టి ఇవ్వబడును. అతితక్కువ SFt. రేట్లతో (1500-1800) గుడ్ క్వాలిటీ మెటీరియల్స్, వాస్తు ప్రకారంగా వర్కింగ్ ప్లాన్స్‌తో అతితక్కువ సమయంలో కన్‌స్ట్రక్షన్ చేయబడును. ఫోన్: 7032495920 [H-797544]

COMMERCIAL SPACE

- Commercial House for Rent Plot No. 155 Ground & First Floor 3200 Sq. Ft. Main Road, Teachers Colony, Gunrock, Tirumalagherry, Sec-Bad. Ph: 9701029990 [H-793685]
- Ameerpet X Road, Comm Building for Rent 4 flrs space avl 1700 to 6840SFT Opp New Narsing Emporium 9440235081, 9885058891 [HA-93504]

COMMERCIAL FOR SALE

- 2 Shutters for Sale, Gandimaisamma - Ayodhya X rd@ basuregadi Village 124 Sq Yds main rd bit 40,00,000 only Ph :7330795073 [H-781380]
- Commercial Space 5000 - 10,000 SFT 3rd & 4th floor @ ManiRatan Towers, Near Ramkote X Roads Kachiguda, Hyderabad GHMC Approved & Bank Loan Facility available. Cont: 9849010077, 6301870439 [HA-1675]

FARM HOUSE FOR SALE

- Farm House for Sale Near Aler, Only In Land Cost 5400/- Per Square Yards Call me for Details Ph : 9246508593. [H-793694]

FARM LAND

- 32 వందల మొక్కలతో వాస్తుకు అనుగుణంగా, పక్కా రిజిస్ట్రేషన్‌తో 242 గజాల ఫామ్‌ల్యాండ్ కేవలం 4 లక్షలకే కొనండి హీరో హోండా బైక్ ఉచితంగా పొందండి. ఈ అవకాశం కొద్ది రోజులు మాత్రమే. 9398308264. [WA-6973]

FLAT FOR SALE

- EAST HYDERABAD NEAR Infosys, Premium 3BHK Flats Gated Community Club House, Modern Amenities. Just Rs: 4699/- Per Sft Call: 9700554544. [H-780804]
- Jeedimetla, TSIIC Colony, Shapur Elite County, 2&3BHK, 1000Sft-1550Sft, GYM, Function Hall Play Area, Ready to Occupy 8790738313, 8008813256. [H-780859]
- KPHB, Opp.GHMC Water Tank, Near Arjun Theatre, E/F, 3BHK (1465 S.ft) Flat sale in SP Arcade (No.501) Car parking 9652344999/9866043178 [H-792888]
- Old Bowenpally, Nr Ocimum School, Progressive Colony, East Facing, 935sqft, 36UDS, 24hrs water, 36 lakhs Neg. Cont: 6300364724 [H-781217]
- 1BHK Flat for Sale: 550sft. Rate 26 Lakhs, Opp. Sharadha Theatre, Saroor Nagar, Dilsukhnagar Contact: 9010158837. [HA-2797]
- 1719 SFT. 3 BHK FLATS, EAST Face Ready To Occupy Near Deer Park, Hayathnagar. Contact : 9348586855, 9441868788 [H-780902]
- Hubsiguda Street No-8, Hema Mansion 1240 SFT, North Face SBI Bank Building 2BHK Flat For Sale Call : 6300138100 [H-797484]
- East/West facing 2BHK Premium Flats (1110 sft) are for sale in Gajularamaram, KPHB. 56 LAKHS including amenities. No GST. OC RECEIVED ready to move in. 7569642628. [H-797537]
- Hayath Nagar, Near Podar International School, 2BHK (1065 Sft), 3BHK (1370 Sft) for Sale. Cont: 9728369369 [YA-8164]
- 2BHK and 3BHK Flats are Available at an Upcoming Ultra Luxurious Mega Gated Community Near Chandanagar, Ph: 7997659997. [H-780901]
- Bandlaguda Jagir Near Langar House SMR Vinay Project 1390Sft. & 1350Sft. Luxury Hi-Rise Flats, Gated Community. Ph:9553422266. [H-781209]
- 3BHK East Facing New Flat for Sale, with balcony and 3 side Road, and Ventilation 100% Ready to Occupy with All Amenities Like Intercom, Gym, Kids Play Area, Car Parking, ETC. Near Ratnadeep, Shivalayam Road, Manikonda, Hyderabad. Contact: 6301361026, 9700009910. [H-793699]

GOWDONS FOR RENT

- New Godown for Rent Ready to Occupy, HMDA, 43000Sq.ft. 80Ft BT Road, Singannaguda, Baswapur Rd. 12Km from Medchal. Ph: 7396142345, 9849142345. [H-781627]

HOUSE FOR SALE

- Indp. House in Gated Community 167 Sq.yds (30x50), 2BHK E/F, For Sale @ Srinagar Township, Tornur, Hayathnagar, Hyd. Ph: 8143555999 [H-780904]
- Residential Whole Building for Outright Sale 240 SqD G+3 + PH, Total 15 Flats Fully Furnished Monthly 2.5 Lakhs@ Anjaiah Nagar, Gachibowli Good For Investment. Contact: 7702054695 [HA-11214]
- New House for sale@dammaiguda Main Road, Dr. A.S.Rao Nagar, G+2, 127 sq yds, 2750 Sft, N/F, Price@1.20 Cr Negotiable. Ph: 9731119800 [H-781626]
- Kukatpally Near Traffic Police Station G+4 Building 130 Yards, Rental Coming 1 Lakh Per Month. Ph: 9052825333. [H-793697]
- 267. Sq. Yds Independent House @ Srinagar Colony, Hydershakote Suncity, is for Sale @ Plot Rate. Int. Person Cont : 7995590077. [H-793698]
- Samatha Nagar, Near Adarsh Vidya Bhavan School, Badangpet, 1100Sft. of R.C.C. Roof, 150 Sq. Yards, W/F, Ph :8309547707, 9390421547. [H-793695]

LAND FOR SALE

- చూడాలి మా మహేశ్వరం గ్రామంలో గుట్టకు సమీపంలో 5 గుంటలు & 10 గుంటలు E/F ఫామ్ ల్యాండ్ అమ్మకానికి కలదు. గుంట 3.00 లక్షలు. రిజిస్ట్రేషన్ ఉచితం. రైతు భూమి. పోన్: 9700480799, 8074486616. [H-781491]

GAJWEL-JAGDEVPUR LAND FOR SALE 1Acr & 2 Acrs (Agriculture) Kondapochamma Temple Road Wattipally (V) Jagadevpur (M) 9493174151

- మహేశ్వరం రియల్ ఎస్టేట్: మన్‌సాన్ పల్లి, ఆమీర్‌పేట్, నాగారం, కందుకూరు, తుమ్మలూరులో ప్లాట్లు, వ్యవసాయ భూములు & రీసేల్ ప్లాట్లు అమ్మబడును & కొనబడును. ఫోన్: 9177887748 [H-792886]
- నార్కట్‌పల్లి వివేరా హోటల్ వెనుక, హైదరాబాద్-విజయవాడ హైవే 11 ఎకరాలు, ఎర్రటి భూమి, ఉదయ సముద్రం కాలువ ప్రక్కన. ఫోన్ : 9848022133, 9000608511 [HA-3233]
- Prime Property Industrial Land 1 acre North & South Facing Road, Built up area 25000Sq.Ft at IDA Cherlapally Phase-2. Ph: 8639547482 [HA-02009]
- Ibrahimpatnam, From Sagar Road 3 KM Kamarguda, Elimineddu Tata Airospace Road, 20 Gunts (1/2 Acre) N/F, 60 Feet Road, Ph: 9704175105, 9848456899 [H-781600]

LEASE

- LEASE / BUSINESS, 10Acrs Land in Vikarabad, 3km from railway station/Bus station. Call: 8179094243, 9701501323 [HA-93345]

RENT / LEASE

- కర్మాల్ లోని హైదరాబాద్ హైవే మెయిన్ రోడ్డు గల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 1వ & 2వ అంతస్తుగల 4,500 Sft (G+2, 4,500 Sft) దుకాణములు అద్దెకు ఇవ్వబడును. సెల్ : 7013862389 (E&OE) [J-433]
- AMANGAL టౌన్ నందు అయ్యప్ప కొండ ఎదురుగా Hyd హైవే నందు 30x40 (1200 Sft) రెండు షైవలా హోర్డింగ్ అద్దెకు కలదు. సెల్: 7013862389 [J-434]
- Lease or Rent only for Banks or Super Markets G+2 Each Floor 1955 Sft Beside Triveni School,Hydershakote main Road. Ph: 9030444646, 9059143134 [H-797600]

PLOT FOR SALE

- బెంగుళూరు హైవే బూర్గుల, నంగ, రాయకోల మరియు సదాశివపేట్, యాదగిరిగుట్ట, తూప్రాన్ ఏరియాలలో DTCP లేఅవుట్ ప్లాట్లు అమ్మబడును రేటు గజం 8వేలు-25 వేలు. ఫోన్. 8143225008 [H-793434]
- కుంట్లూరు, అబ్దుల్లాపూర్ మెట్, మాచ్చెగూడలో ZP రోడ్డు అతి దగ్గరలో మార్కెట్ రేట్ కంటే అతి తక్కువ ధరలో క్లియర్ టైటిల్ E/F ప్లాట్స్ అమ్మకం. డైరెక్ట్ ఓనర్. ఫోన్ : 8885120018. [H-781430]
- BDL ఆఫీసర్స్ కాలనీలో 500 చ.గ.ల ప్లాట్ అమ్మకానికి కలదు. నందిగామ్, పటాన్‌చెరు. సంప్ర. ఫోన్ నం. : 9248906991, 9949592380 [WB-9037]
- JB Infra : Low రేట్స్ & హై బెనిఫిట్స్ DTCP ప్లాట్స్ విజయవాడ హైవే ఫేసింగ్ చౌటుప్పల్‌లో, RRR దగ్గరగా, సాగర్ హైవే, ఇబ్రహీంపట్నంలో HMDA ప్లాట్స్ & విల్లాస్ ✆ 94914 87423 [B-921]
- Fortune Butterfly City కడ్తాల్ 18333 ఎకరాల, ముచ్చర్ల ఫార్మసిటీ దగ్గర, 60 & 40 Ft. రోడ్ గల లేఅవుట్ ప్లాట్స్ గజం 6500/-, 11500/- సైట్ విజిట్ సంప్ర: 9849837017. [H-797535]
- VJA, బెంజిసర్కిల్‌కి 5 కి.మీ. గన్నవరం, బందరు రోడ్డు, కంచికచర్ల దగ్గర శ్రీగంధం మొక్కలతో ఇళ్ళ ప్లాట్స్ చ॥గ॥ 1,900/-, నుండి 17,500. సంప్ర : ✆ 93906 65999 [B-44]
- ప్రతి ప్లాటుకి స్క్వా॥ గోల్డ్ ఆఫర్ కొద్దిరోజులే, DTCP అప్రూవ్ లేఅవుట్ గజం॥ సాగర్ హైవే, ఫార్మాసిటీ దగ్గర చ॥గ॥ 7999/- స్పాట్ రిజిస్ట్రేషన్. ఫోన్ : 7416428913. [HA-2796]
- 120 Sq.Yds ప్లాట్లో 640 Sft తో 14 వంద్ల మొక్కలు కట్టిన ఫామ్ హౌస్, ఫర్నిచర్ అమ్మబడును. బుక్ చేసుకున్నవారికి 1 Lakh worth గోల్డ్ ఫ్రీ. సెల్: 9390111828. [WA-6972]
- కేవలం గజం 7,500/- మాత్రమే బెంగుళూర్ హైవే, షాద్‌నగర్, రాజాపూర్, "DTCP Layout, (*స్పాట్ రిజిస్ట్రేషన్ బ్యాంక్ లోన్ సదుపాయం కలదు) సంప్రదించండి : 9032922944 [H-797679]
- Plot for sale 180Sq.yds. Plot@9,000/- Opp: J&J, P&G, Panjerla, Kothur, Negotiable Contact Owner: 7075372766 [HA-11212]
- Yamnampet, Ghatkesar, 420Sq. yards Plot, behind Sreenidhi Institute of Sci & Tec. 19500 Sq.yards. Nagotiable. Contact: 9676928599/ 9849100419. [HA-11213]
- 225Sq Yards Plot in Grand Ville Gated Community Near AIIMS Bibinagar Contact: 9666640405 [H-797492]
- Quthbullapur (M&V) jeedimetla, Survey number 123, Suchitra Main Road backside, commercial Plot 1185sqyds. Ph:8977778777/ WhatsApp:8801488187/8686911111 (No Brokers) [HA-93535]
- East Facing Corner Plot (62 sq yards) For Residential & Commercial purpose located at Vaninagar, Malkajgiri. East Face 30ft road, South Face 30ft road, Price 45lacs. Ph : 8374390599 [HA-2050]
- 667sq.yds Commercial Plot For sale near TCS Adibatla | 375sq.yds plot at FABCITY Thukkuguda & 1Acra 20guntas land sale at Ankireddyguda Vijayawada highway road. Ph.9966852899 [WB-9159]
- Prime Property Open Residential Plot East Facing measuring 495Sq.Yds in EC Nagar, Cherlapally, Ph: 8639547482 [HA-02010]
- HUDA Registered, 187 Sq. Yds. Open Plot For Sale. N/W Corner, 2 Sides Road @ Bolarum-Turkapally Road, Railway Employees Colony-Sec'bad. Ph 9346687627, 9059008666. [H-780855]
- Manneguda-HMDA Villa Plots in Gated Community & insider ORR. Close to Software Hub Near B.N. Reddy Nagar, Bank Loans avbl. Ph : 8985555077 [H-6196]
- No Agent Sales, Buy DTCP Plots @ 3300/- Near Aleru, Yadagirigutta, Kolanupaka, Invest on open Plots and be Safe & Secure. Ph : 8712378382, 8106826332. [HA-10791]
- Mallapur Village Saroor Nagar (Mandal) Venkatapur Grampanchayat, Plot No-4, W/F, 33 Ft. Road, 286 Sq yds RCI Road. Call : 6300138100. [H-797485]
- Jaisuryapatnam Nadergul Village, Plot No. 30A, 300Sq.yds., W/F, 50x54 Size Plot for Sale. Ph : 9849484588, 9246336721. [H-793696]
- HMDA DTCP PLOTS BANK LOANS @ Amazon Data Centre Near 200ft pharmacity Road 9391661049, 9491400123 [HA-93305]

PROPERTY FOR SALE

- అన్ని వసతులతో, అందుబాటు ధరలో వ్యవసాయ భూమి 80ఎ॥ Red Soil-Clear Title పూర్తి సీటీ వసతి Road Face అన్ని రకాల తోటలకు అనువైన భూమి. ఫోన్ : 9494563339. [HA-8547]
- Commercial New G+4 Building for Sale at Kukatpally "Y" Junction 25,000 Sft. with MNC Tenent Contact: 7737729393. [H-797488]
- We Want to Buy 5 Acers to 50 Acers Land in R.R District Limits for Purchase or Development. Clear Title or Dispute / Revenue Pending Contact: +91 7702243051 [HA-1753]
- We Want To Sell To Builders 3,25,000 sft with permission 2 Cellars+G+9+2 Floors TDR At Sainikpuri,1350/- rs per sft Negotiable Contact: +91 7702243051 [HA-1752]

TO-LET

- 4BHK House For Rent in 9th Phase KPHB Colony Phone 7671952328 [HA-2040]
- Banjara Hills, Road No - 3, Almond House Backside, 3 BHK (2000 S.ft) Flat for Rent in Meghana Residency., 2nd floor, 2 Car Parking : 9440183388 [H-792887]

Services

- రియల్ ఎస్టేట్ లో డిజిటల్ మార్కెటింగ్ తో లీడ్స్ తెచ్చుకునే పద్ధతులను Digital BVR తో ప్రాక్టీస్ చేయండి. మంచి భవిష్యత్తు కోసం, నిపుణుల సపోర్ట్ అత్యుత్తమమైన డిజిటల్ మార్కెటింగ్ ప్రోగ్రాం బ్రెయిన్ ఫోన్ : 9882479739 [H-797540]

ASTROLOGY

- కేరళ మాంత్రిక సాయి స్వరూప జ్యోతిష్య వి.వి. అయ్యప్పన్ (స్త్రీపు) వశీకరణం, సంతాన, ఉద్యోగ, ప్రేమ వివాహం, నడి-వడి కలహం, ప్రేమలో మోస పోవడం ఏలాంటి గుప్త క్షుద్ర నివారణ సమస్యలకు శాశ్వత పరిష్కారం. సంప్ర॥ 8678677754 [Y-784263]

BUSINESS SERVICE

- "CIBIL" తో సంబంధం లేకుండా హైదరాబాద్ GHMC" పరిధిలోని ఇండ్లు, అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ పై ఫైనాన్స్/బ్యాంక్ లోన్స్ ఇప్పించబడును. సంప్రదించు ఫోన్. 7075700632, 9490675859. [H-797664]

- మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739

BUSINESS OFFER

- పెట్టుబడి పెట్టండి అధిక లాభాలు పొందండి. మాకు అతి పెద్ద ఫుడ్ స్టఫ్ & ఆయిల్ బిజినెస్, పార్ట్‌నర్స్ కావలెను. రోజు లాభం డబ్బు అమ్మకు, రిటైర్డ్ వారు, ఫైనాన్స్ ఇన్వెస్ట్‌మెంట్ చేయు వారు, కొత్తగా బిజినెస్ పెట్టేవారు బిజినెస్ చేసే వారు డైరెక్ట్ సంప్ర. ఫోన్ : 8008251856 [HA-1503]
- Live Good America కంపెనీలో మెంబర్ షిప్ పొందితే మంచి ఆదాయం. MLM లీడర్లకు ద్వారా మహిళలకు ప్రాధాన్యత సపోర్ట్ Ph: 7093320051 [H-781216]
- స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టకొని నెలకు లక్ష రూపాయలు సంపాదించుకొనే అద్భుతమైన అవకాశం. Experts చేత Trading Support ఇవ్వబడును. Ph: 7013169624 [H-796790]
- స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్‌లో కొత్త పాలసీ కోసం ఫోన్ చేయండి. లేదా ఏజెంట్‌గా జాయిన్ కావటానికి సంప్రదించండి. ఫోన్ : 9000543747 [HA-11202]
- 200చ.గ. స్థలంలో సూతనంగా నిర్మించిన ఫుడ్ తయారీ ప్యాకింగ్ మిషన్, Raw మెటీరియల్స్ & పార్ట్నర్లలో రన్నింగ్ బిజినెస్ లేనికొనుటకు 18వేల 10లక్షలు అమ్మబడును కలదు. గండిమైసమ్మ, Hyd. ఫోన్ : 7386796623 [H-781376]

INSURANCE

- కోటి రూపాయల మొత్తం మెచ్యూరిటీ కొరకు, కోటి రూ॥ ఉచితమే ఇన్సూరెన్స్ కొరకు ప్రతిరోజు 300/- రూ॥ చొప్పున పొదుపు చేయండి. పెన్షన్, పిల్లల మనీబ్యాక్ LIC పాలసీల కొరకు, కరోనా రక్షక్ హెల్త్ పాలసీ కొరకు, శ్రీరామ్ చిట్స్ & డిపాజిట్ కొరకు సంప్ర. 9246351657. WWW.LICSAMRAT.COM [HA-11208]

YUVATHA MELUKO

- గత 10 సంవత్సరాల నుండి మన బతుకులు నాశనం చేసిన వారిని ఓడిద్దాం. మహిళలకు 50% సీట్లు, మనం కలిస్తే తక్కువ డబ్బుతో రాజకీయం "మా తెలంగాణ పార్టీ" ఏర్పరుస్తుంది. సెల్ Whatsapp: 8790476988. [H-780801]

INTERIORS

- Lavish Interiors - Since 2010. We Done Excellent Interiors Living, Dining, Bedroom Cupboards, Modular Kitchen Etc., with Experienced Workers Ph:8143959797. [H-797635]

PERSONAL CARE

CHANGE OF NAME

- I, A Nagalakshmi W/o. Domala Vigneshwar, H.No.8-2/2/2, Flat No.308, Saanvi Elite, Reddy's Colony, Boduppal, Medchal-Malkajgiri District - 500092 as Changed My Name as Vasavi Domala with Immediate Effect for all Purposes. [H-781629]
- I Olga Gorti W/o Bhargav Sundaram Gorti R/o Nallagandala, Hyderabad has changed my name from Olga Nikolaevna Kolosova to Olga Gorti for all future purposes. [HA-1999]
- I, Erugu Renuka, W/o. Pakala Venkata Narsimlu, R/o. H.No.3-106/13/10/20, Boduppal, HYD -500092 Changed my name as Pakala Renuka [H-780860]
- I, RADHA DANALAKOTA R/o. H.No. 10-6-109/ 3/12, Lingojiguda, Saroornagar Village & Mandal, Rangareddy, TS. Changed my name as Danala kota Anuradha W/o. Danala Kota Ravinder [H-781215]
- I, Komali Naidu Madasula, R/o H.No 12-11-316, Warasiguda, Besides Andhra Bank ATM Lane, Secunderabad - 500061. Have changed my name to Komali Brahmamudi. [UA-32343]
- I Gannamaneni Swapna W/o Krishnamaneni Raju R/o of 1-4-170/A13/B/7, Chandrapuram Colony, Alwal shall henceforth be known as Krishnamaneni Swapna affidavit No 32AA694269 sworn before notary B Ramesh dated 25/05/2023. [WB-9166]

LOST

- I B.Kurumurthy S/o Late B.Hanumanthu H.No:11-2-937 Habeebnagar Mallepally Road.. Lost My Registered Sale Deed bearing Doc No: 3724/99 (Peddamberpet SRO) while travelling on bike from Mallepally to Nampally Govt. Hospital... If anyone found call Ph: 9553661278 [H-780858]

PAYING GUEST

- సరోజినీ అమ్మ Paying Guests నిలయం అన్ని వసతులతో సౌకర్యవంతమైన హోమ్, భోజనం, వసతి కలదు LB Nagar Ph: 8886989701/ 7989377042 [H-797641]

TOURS & TRAVELS

- షిరిడీ, ఐదు జ్యోతిర్లింగాలు, కొల్హాపూర్+21 క్షేత్రముల మహారాష్ట్ర యాత్ర 8 రోజులు June 14న, రామేశ్వరం+30 క్షేత్రాలు 10 రోజులు June 22న, పూరిజగన్నాథ్ + 14 క్షేత్రాలు 5 రోజులు July 4న, గోవా+ కర్ణాటక 20 క్షేత్రాలు 10 రోజులు July 13న లక్ష్మీటూర్స్. ఫోన్ : 9866246466. [HA-11203]
- "Sri Maanya Holidays" యూరప్, 18రో. ప్యాకేజీ 70,000/- డిస్కౌంట్ కేవలం 361,999/- & సింగపూర్ మలేషియా & థాయిలాండ్. 10రో. 1,48,999/- వ.పీసా+రం+భో, కండిషన్స్ అప్లై. ఫోన్: 9705555897 [H-781379]

Wanted

- నల్లకుంట (అడిక్‌మెట్)లో గల మా ఆఫీస్ లో ఉద్యోగం చేయుటకు కంప్యూటర్ అనుభవము గల రిసెప్షనిస్ట్ (M/F) మరియు ఫీల్డ్ ఆఫీసర్ కావలెను. సంప్ర: 9701238229. [H-792885]
- అమీర్‌పేట్‌లో 80 సం॥ల పెద్దమనిషిని చూసుకొనుటకు పనిమనిషి కావలెను. మంచిజీతం + వసతి + భోజనం సంప్ర: 9848454499/ 8367679977 [H-797690]
- నల్లగండ్ల, తెల్లాపూర్ ఏరియాలో M/F హౌస్‌కీపింగ్, ఎలక్ట్రీషియన్స్, ప్లంబర్స్ కావలెను. హౌస్‌కీపింగ్ సర్వీస్ చేయబడును. ఫోన్ : 7993580833, 7660877815. [H-796893]
- శతాబ్ది ఆర్గానిక్ ప్రొడక్ట్‌ను డిస్ట్రిబ్యూట్ చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలర్స్ కావలెను. వివరాలకు ఫోన్ : 9966189898 [H-778997]
- గో రక్షకు సహకరించి 1000రూ॥ల నుండి 25000 రూ.ల ఆదాయం లేదా 10000రూ ల నుండి అంచెలంచెలుగా 1000000రూ॥లు అప్పు పొందు వివరములకు సంప్ర. 9502907465 [H-781691]
- జూన్ మొదటివారంలో అమెరికా వెళ్లుతున్న మాకు ఇంటి పనులు చేయుటకు 40-50సం॥ వయస్సుగల ఆడమనిషి కావలెను. USA విజిటింగ్ వీసా కలిగిన వారు మాత్రమే సంప్రదించ గలరు. ఫోన్ : 9290415199 [HA-93529]
- ప్రముఖ బట్టల షాపులో పనిచేయుటకు హెల్పర్స్ (జెంట్స్) కావలెను. జీ. 10-15వేలు, OPP: KPHB మెట్రో RLY. Stn. కూకట్‌పల్లి పరిసర ప్రాంతాల వారు సంప్ర. ఫోన్ : 7780104917, 8383761298 [H-781377]
- దిల్‌సుఖ్‌నగర్ పరిసరాల లో నివసించు కార్పెంటర్స్, (మాడ్యులర్) అల్యూమినియం ఫ్యాబ్రికేటర్స్, ఎలక్ట్రీషియన్స్, పెయింటర్స్, టైల్స్‌లేయర్స్, హెల్పర్లు కావలెను. ఫోన్ : 9000779993 [HA-2761]
- చిక్కడపల్లి లో బ్యాంకు DSA లో పనిచేయుటకు (లోన్ కలెక్షన్స్) అనుభవం ఉన్న టెలికాలర్స్ స్త్రీ/ పురుషులు కావలెను. మంచి జీతం+ఇన్సెంటివ్ ఇవ్వబడును. Qly: 10th - Degree. ఫోన్ : 9959612756. [H-781690]
- అమీర్‌పేట్‌లో సెక్యూరిటీ సూపర్వైజర్స్ కా॥12గం. డ్యూటీ. జీ: 15వేలు. బేగంపేట్ & అమీర్‌పేట్ లో సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12గం. డ్యూటీ. జీ: 13 వేలు. సంప్ర : 7032066787, 8948830807 [H-796788]
- కేశవరెడ్డి పల్లి నందు గల ప్లాట్లు లేఅవుటు పనులు సూపర్‌వైజ్ చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. జీతం: 25వేలు. సంప్ర. ఫోన్ : 7816037677 [HA-163]
- జీవితాంతం ఎక్కువ సంపాదన ఏ పెట్టుబడి లేకుండా కావాలంటే LIC ఏజెంట్‌గా చేరండి. 10th పాస్ అయిన ఆడ/మగ పార్ట్/ఫుల్ టైం పనిచేయుటకు సంప్ర: 9246351657 [HA-11209]
- HYD (ఉప్పల్) ప్రముఖ హౌస్ కీప్ సంస్థ లో పని చేయుటకు టీలీ బీలీ కాలర్స్ 5, టీలీస్ సూపర్ వైజర్స్ 8, లీడ్ రిసెప్షన్స్ 2 స్త్రీలు కావలెను. జీతం: 10000/ -18000/- షిఫ్ట్ ఫ్రీ. ఫోన్: 8300638588 [H-778995]
- ప్రీమియర్ హోమ్స్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి + భోజనం, జీ 18K ఏజెంట్ కమీషన్ 3K Ph : 9848571888 [H-793132]
- ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థకు ప్లాట్స్ మార్కెటింగ్‌కు ఇన్సూరెన్స్, చిట్స్, రిటైర్డ్, VRS, టీచర్స్, గృహిణులు, టీమ్ లీడర్స్ కావలెను. ఫిక్స్‌డ్ జీతం+ సపోర్ట్ & ఫారెన్ ట్రిప్స్. ఫోన్ 7013794440. [HA-93473]
- CM హోమ్‌కేర్ నర్సింగ్ బ్యూరో, ఇంటి, వంట, పేషెంట్స్ చూసుకోవడానికి కేర్ టేకర్స్, ఇంటికి పంపబడును. 20-50y స్త్రీ/పు. 24/7 మా వద్దే ఉండి లాంగ్ టైమ్ డ్యూటీ వర్కర్స్ కావలెను. జీ: 16-20K 6309807798, 9121099519 [H-797533]
- ఆడ పనిమనిషి ఇంటిపని కొరకు, భోజనం +వసతి+10వేల జీతం & Office Assistants Girls 10th పాస్ అయిన వారు కావలెను. Dr. Srinivas ఫోన్: 9848596707. [HA-10792]
- హైదరాబాద్ లో ఇంటిపని, వంటపనికి & వృద్ధులను, పిల్లలను చూసుకొనుటకు 9am to 6pm & 24 గం॥ స్త్రీలు మాత్రమే అర్జెంటుగా కావలెను. జీతం: 15వేలు. సంప్ర. 9985159897 [H-796785]
- వనస్థలిపురం, కొంపల్లి, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, షేక్‌పేట్ బ్రాంచిలో అర్జెంటుగా కొరియర్ సంస్థ World First నందు పనిచేయుటకు పరిసరప్రాంతాల పికప్ & డెలివరీ బాయ్స్ కావలెను. ఫోన్ : 7799994504 / 05 / 02. [H-781323]
- రైటర్ కంపెనీలో పనిచేయుటకు అనుభవం కల్గిన డ్రైవర్లు కావలెను. Q: 8th క్లాస్ & Above సంప్ర: 7799999761, 8328211312 [H-793433]
- కూకట్‌పల్లి KPHB, ఎల్బీ నగర్ ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో Boschలో పనిచేయుటకు సిస్టం ఆపరేటర్, టీలీ-కాలర్స్ వెంటనే కావలెను. జీతం: 10K to 12K Ph: 7675875022 [H-781689]
- రెసిడెన్షియల్ స్కూల్ హాస్టల్‌లో ఉంటూ పనిచేయుటకు వార్డెన్ & వనివారు (ఫ్యామిలీ) యువతి, యువకులైన టీచర్స్ ట్యూటర్స్ కు వార్డెన్స్ కావలెను. హయత్‌నగర్. Ph: 8790998430 [H-797493]
- లిథియమ్ అర్బన్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ బెంగుళూరు సిటీలో 4 వీలర్ డ్రైవర్స్ కావలెను జీతం - నెలకు రూ.19000 నుండి రూ.22000 + ఆరోగ్య బీమా + పిల్లల విద్య ప్రయోజనం. వివరాలకు 040-49170007 నంబర్‌కు కాల్ చేయండి ఇంటర్వ్యూ: 31, జూబ్లీ ఎన్‌క్లేవ్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ 500081 [QA-1083]
- అమీర్‌పేట్ ప్రముఖ రియల్ ఎస్టేట్ కం.లో పనికి॥ ఫార్మ్ ల్యాండ్ లో అనుభవం గల (M/F) మార్కెటింగ్ జీ॥ & 60 కాలర్స్ కా. మంచి జీతం+కమీషన్. VRS, LIC, Chits, Rtd. MLM వారు ప్రైఫ్స్. ఫోన్:7842161232 [H-780805]
- అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్, ఫీల్డ్ ఆఫీసర్స్ & అకౌంటెంట్, RTC కార్గో అటెండర్స్ కావలెను. సంప్రదించండి. 9392663777, 9030001313, 9246663777 [HA-1334]
- డైరెక్ట్ జాబ్ 18-50 సం.ల మహిళలు/మా కంపెనీ కొరకు వెంటనే కావలెను. ఉచిత వసతి+భోజనం+ జీతం: 16000-30000 వేల వరకు, స్పాట్ జాయినింగ్. ఫోన్. 8886310431. [H-781492]
- S.R.నగర్ లో ఇంట్లో పని చేయుటకు అనుభవం గల లేడీస్ కావలెను. యూసుఫ్‌గూడ, ఫిలింనగర్, బోరబండ దగ్గర్లో ఉన్న వారికి ప్రాధాన్యత కలదు. ఫోన్ : 9704675061, 8912354322. [HA-210]
- HYD లోని ఇంటర్ నెట్ సంస్థలో Cable work చేయుటకు వర్కర్స్ కావలెను. జీ॥ 9000/- & ఫ్రీ భోజనం + ఉచిత వసతి సౌకర్యం. No Qualification సంప్ర॥ సెల్: 9030555366. [W-785568]
- సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అత్తాపూర్ పిల్లర్ నెం. 150 దగ్గర ప్రముఖ హాస్పిటల్ లో (M/F) 12 గం. డ్యూటీ కోసం గార్డ్స్ కావలెను. జీతం: 15-16వేలు & లక్డీకాపూల్‌లో హౌస్ కీపింగ్ కా॥ ఫోన్: 8978907070 [H-780803]
- 5సం.ల అనుభవం (60సం. లోపు వయస్సు) హెవీ లైసెన్సు డ్రైవర్లు, మెకానిక్ స్కూల్ బస్ నడపటానికి కావలెను. ఇండస్ యూనివర్సల్ స్కూల్, యాప్రాల్. ఫోన్ : 9000551051. [HA-93433]
- ప్రముఖ కార్పొరేట్ కంపెనీలో మార్కెటింగ్ చేయుటకు M/F పార్ట్/ఫుల్ టైమ్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. (నెలకు 50వేలు ఆపైన సంపాదించుకోవచ్చు) సంప్ర: 9866645031. [H-797686]
- ప్రముఖ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉండి పార్ట్ టైమ్/ఫుల్‌టైమ్ పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం: 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 8341371684 [G-786361]
- Wanted Welders & Helpers Royal Fabrication OU Colony Call: 9502848262 - 9989708312 [WB-9030]
- Wanted Academic Incharge and Mathematics Teachers for High School for Matrusri E&L School (SSC Board) at Nallakunta. Very Good Salaries as per Market Standards. (Negotiable) Contact: 7331129454. Contact immediately please [WB-9038]
- Well Experienced Cook & House Keeping (Age 30-35yrs) Female, without any Issue 24/7 At home @ Bangalore. Call: 9731274722. [H-797495]
- Wanted Sales men / Sales Girls for Om Sai krishna pearls and Jewellers Showroom Chapel Road, LB Stadium, Beside Assembly Metro Station Road, Pillar No. 1247, Khan Lateef Khan Estate, Hyd. Contact: 9959963307. [HA-92000]
- Wanted Female Telecallers for Bank Purpose @ Panjagutta Q: Inter, Sal: 11k-15K + Incentives. 9866197581. [H-797541]
- Urgently Required Tele Callers (Female) 5Nos & Office Executive (Male) - 1Nos For insurance Firm Qual - Any Degree Location - A S Rao Nagar & Vanasthalipuram Mob: 9014678183 / 9398251723 [H-781428]
- For Our Expansion Program for the New Academic Year we are Looking for Senior and Junior Accountants with Accounting/ Audit knowledge. Also Looking for Teachers for all Subjects and Principals. Contact: 9100547885 [HA-10799]
- Wanted Male Campus principal, Male Academic Principal. Salary Upto: 35,000/-. Qualification: Degree, Age: 35 to 45Yrs. Experience: 3 to 5Yrs. Experience in Educational or Any other sector. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 9100069434, 9249733346 [G-4275]
- Wanted Marketing incharges, Marketing Team Leaders, Class incharges, Admissions incharges, Female Hostel incharges. Salary : 10,000/- to 25,000/-. Qualification: Any Degree, Age: 25 to 45Yrs. Job Location: Dilsukhnagar, Hyd. Contact: 8978180857, 9100069079 [G-4277]
- Wanted Field Officer For Security Company. Two Wheeler Compulsory Salary Up to 20,000/- Contact : 9246183006 [HA-13767]
- Wanted Computer Operators Tally Intract or Any medical & Helpers in Medical C & F Autonagar, Hyderabad. Ph : 9246244041. [H-797483]
- Wanted Agents PRO for MBBS Abroad & Female Tele Callers at S.R. Nagar, Fixed Salary & Good Insentives. Ph : 9553800026, 9121599823. [H-797486]
- Wanted Supervisor To Work at Isnapur, Wanted Drivers For Buses & Cars, Wanted accountant Ph : 9394500079/ 9885302345 [H-797480]
- Required 5 Female Accountants & Data Entry Operators to work in CA Office. B.Com/ M.Com / MBA / MA (Exp 0-3Yrs) Freshers also can apply. 8639091514 [G-7052]
- A Leading Pharmaceutical Co. Shatayushi Health Care Pvt Ltd Pune Requires Area Sales Manager / Medical Representative for all districts of Telangana. Send your Resume on WhatsApp Number - 9923000311 [UA-124]

FACULTY TEACHERS

- షాదో టీచర్: మియాపూర్‌లోని ఒక స్కూల్‌లో గ్రేడ్ 1 చదువుతున్న 5 ఏళ్ల బాబు కి ఉ॥ 8గం. నుండి మ॥ 3గం. వరకు స్కూల్‌లో ఉండి చదివించేందుకు షాడో టీచర్ కావలెను. కనీసం గ్రాడ్యుయేట్ ఉండాలి. సంప్ర॥ 7989148358, 8317513092. [H-797494]
- Experienced Lady Teachers for Maths, Science, Social & Telugu GFHS Noor Khan Bazar, Chaderghat Contact: 9515743694/ 8367483235 [H-781214]
- Wanted Teachers Nur-10th All Subjects Aaya & Watchman (Room Available) Wishdom High School, Kukatpally. Ph : 9182934762, 9160739456. [H-781378]
- Wanted Teachers All subjects all classes. Interview 10am-2pm Daily, Patmos School, Fathenagar, Hyd. 9177533556, 9701750441 [HA-93534]
- English Teachers' Training to get Trained, Certified & Get Highly Paid Jobs in Top 500 Edu Inst: Cont.9248481331 [HA-11207]
- Wanted Experienced Faculty to Handle 6th to 10th Mathematics, Biology and Physics Part-Time at Thurkayamjal. Ph: 8142339909. [HA-11206]
- Incharge, Tel, Hindi, Eng., Maths, Bio/Phy Science & Social for 6th-10 & Tel, Eng., Maths & Science for U.K.G.-5th. Nadergul, Kongara Kalan. Ph:8790190846, 9963635285. [HA-10794]
- Wanted All Subjects JEE/ NEET Faculty JL's & Warden for Krishnaveni Jr. College, BN Reddy Nagar, Ph: 8008556226 [H-780903]
- Wanted Female Teachers With Good Communication Skills For Nursery To 2nd Class At Bachpan Moosapet Call : 7989400638 [H-797481]
- Wanted Receptionist Non-Teaching and Teachers for Nursery 10th All Subjects Mudra high School Boduppal & Mallapur. Ph: 9912224689 [H-781628]
- Wanted Part Time faculty for Maths, Physics, Chemistry to teach for JEE/NEET long Term Batch@ our Institute. Good Salary. Ph: 9885609184 [H-780906]
- Wanted Lady Teachers for I to VII for science, Maths for a Christian Institution@turkayamjal Ph: 9603815547/ 9110391310 [HA-2791]
- Wanted Teachers, Head Mistress & Teachers Well Qualified with Experience, LK-X All subjects, Qly: Degree, PG and B.Ed., Ph : 9700447569 [H-793688]
- Req. Staff for Rep Inst in Hyd. Sr. Faculties for Maths, Physics, Chemistry, Botany, zoology, Economics, Commerce, Civics, Computers, Eng. Arabic & Sanskrit. Jr. Lecturers for all Subjects. Comp. Operator Cum Graphic Designer Specialized MS Office & Corel Draw / Adobe Photoshop Mandatory. Ph: 9052016313, 9666156313. [H-781625]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.